పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.



**కావలి పెన్ పవర్- జూన్ 11**

కావలి రూరల్ మండలం అన్నగారిపాలెంకు చెందిన గోళ్ళ నాగేశ్వరరావు- లక్ష్మమ్మ దంపతుల కుమారుడు ప్రదీప్ వివాహం ఇటీవల జరిగింది. ఆ వివాహ కార్యక్రమానికి హాజరు కాలేక పోయిన శాసనసభ్యులు బుధవారం అన్నగారిపాలెంలోని వారి నివాసానికి చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామానికి చెందిన తేలప్రోలు శ్రీహరి - మాధవి దంపతుల కుమార్తె వెంకట లక్ష్మీ వివాహ రిసెప్షన్ కార్యక్రమం మన్నంగిదిన్నె లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి రూరల్ మండలం జువ్విగుంట పాలెం కు చెందిన బండ్ల వెంకట లక్ష్మీ నారాయణ - పొట్టెమ్మ దంపతుల గృహప్రవేశ కార్యక్రమం జువ్విగుంటపాలెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గృహ యజమానులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు, పంపిణీ



**కావలి పెన్ పవర్- జూన్ 11**

కావలి మున్సిపాలిటీ ప్రజారోగ్య విభాగంలో ఔట్సోర్సింగ్ కార్మికుల గా పనిచేస్తున్న వారికి ఏటా ఇచ్చే సరుకులను బుధవారం మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా కమిషనర్ జి శ్రావణ్ కుమార్ చేతుల మీదగా కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఫణి కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్, రెవెన్యూ ఆఫీసర్ అలిమ్, మరియు శానిటరీ సెక్రటరీలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు స్టూడెంట్ బస్సు పాస్ కౌంటర్‌కు సెలవు

**డిపో మేనేజర్ , రాపూరు శ్రీనివాసులు**




**కావలి పెన్ పవర్ - జూన్ 11**

గురు, శుక్రవారాలలో స్టూడెంట్ బస్సు కౌంటర్ పనిచేయ్యదని ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం కు సంభందించి, నూతన సాఫ్ట్వేర్ డౌన్లోడ్ చేస్తున్నందున స్టూడెంట్ బస్సు పాస్ కౌంటర్ కు గురువారం, శుక్రవారం సెలవు ఇస్తున్నట్లు అయన తెలిపారు. శనివారం అనగా జూన్ 14వ తేదీ నుండి విద్యార్థులకు బస్సు పాసులు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి





**సీతారాంపురం పెన్ పవర్ -జూన్ 11**

సీతారాంపురంలో ఓ ప్రైవేట్ స్కూల్ బిల్డింగ్ స్లాబ్ పనుల్లో అపశృతి చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా సి ఎస్ పురం వడ్డీరాజు నగర్ కు చెందిన బండారు సురేష్ 35 మృతి చెందాడు. డీసీఎం వ్యాను- మిల్లర్ కు మధ్యలో ఉన్న లింకు తొలగించే క్రమంలో ఒక్కసారిగా మిల్లర్ సురేష్ మీదకు దూసుకు వెళ్ళింది. ఈ క్రమంలో డీసీఎం వ్యాను మిల్లర్ కు మధ్యలో చిక్కుకోవడంతో కళ్ళ ఎదుట ఒక నిండు ప్రాణం పోయింది. దీంతో ఆ ప్రాంతం విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న కుటుంభ సభ్యులు. బోరుణ విలపించారు. మృతుడికి. రెండు సంవత్సరాల బాబు మరియు మూడు నెలల బాబు కలరు ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు. బంధువులలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# ఆరోగ్యవంతమైన భారతదేశం కోసం యోగ







**నెల్లూరు , పెన్ పవర్ - ప్రతినిధి జూన్11**

నెల్లూరు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్, భారత ప్రభుత్వం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కళాశాల సహకారంతో అంతర్జాతీయ యోగా దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని గవర్నమెంట్ మెడికల్ కళాశాల ఆవరణంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రాజేశ్వరి పాల్గొని ప్రారంభించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం పిలుపు మేరకు ఒక భూమి ఒకటే ఆరోగ్యం కోసం యోగ అనే నినాదంతో 2025న అనగా ఈ సంవత్సరం విశాఖపట్నంలో జూన్ 21వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుతున్న సందర్భంగా ఈరోజు మెడికల్ కళాశాలలో యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీసు, క్షేత్ర ప్రచార సహాయకులు పి హరికృష్ణ మాట్లాడుతూ గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆరోగ్యవంతమైన భారతావని నిర్మాణం కొరకు యోగ ఒక సాధనము ప్రతి ఒక్కరూ యోగ మీద అవగాహన పెంచుకొని ఆరోగ్యవంతమైన సమాజం వైపు అడుగులు వేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలు సూపరిండెంట్ ఎస్ వెంకటేశ్వరావు, ఏపీ టూరిజం జిల్లా అధికారి ఉషశ్రీ, ఎన్ ఐ సి జిల్లా ఇన్ఫర్మేటిక్ ఆఫీసర్ వి సురేష్ బాబు, ఎల్ డి ఎం మణి శేఖర్, డిస్టిక్ యూత్ ఆఫీసర్ మహేంద్ర రెడ్డి, పతాంజలి జిల్లా ఇంచార్జ్ విజయ్ కుమార్ రెడ్డి, లోకదాలత్ మెంబెర్ ఎం మాలకొండ రెడ్డి, డాక్టర్ శివ రాములు, యోగ ట్రైనర్ పద్మావతి మరియు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులుకు యోగ పై శిక్షణ కల్పించి, ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# జనం గుండెల్లో దేవుడు ఎన్టీఆర్

## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి










**బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా), జూన్ 11 (పెన్ పవర్):**

తెలుగు సినీ పతాకాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవ వేడుకలు ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్టీఆర్ జీవితాన్ని, సేవల్ని స్మరించుకుంటూ భావోద్వేగపూరితంగా స్పందించారు. “జనం గుండెల్లో దేవుడిగా నిలిచిన ఎన్టీఆర్ సినీ రంగానికే కాదు, రాజకీయ రంగానికీ వెలకట్టని సంపద. ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకున్నవాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం వంటి ఆచరణాత్మక నిర్ణయాలను తీసుకున్న ఘనత ఆయనదే,” అని సోమిరెడ్డి తెలిపారు. రాముడు, కృష్ణుడు, అర్జునుడు వంటి పాత్రలతో జనం మనసుల్లో నిలిచిన ఎన్టీఆర్, కొన్ని కుటుంబాలకే పరిమితమైన రాజకీయాన్ని అన్ని వర్గాలకు పరిచయం చేసిన మహానుభావుడని కొనియాడారు. అలాగే మూడు తరాల నందమూరి కుటుంబ సభ్యులతో పనిచేసే అదృష్టం తనకెంతో భాగ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. “ఈ కుటుంబం ఎప్పుడూ స్వార్థం లేకుండా ప్రజల కోసమే పనిచేస్తూ వస్తోంది,” అని అన్నారు.

# సీ.ఐ. ఎండి ఫిరోజ్ ని సన్మానించిన వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వహకులు



**కావలి పెన్ పవర్- జూన్ 11**

గుండె నొప్పి బాధితునికి ప్రయోగించి ప్రాణాలు కాపాడిన వన్ టౌన్ సి.ఐ . యండి ఫీరోజ్ ని బుధవారం వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాష ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్. ఖాదర్ బాష మాట్లాడుతూ ఇటీవల కావలి ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగ లేక్ వ్యూ హోటల్ దగ్గర ఓ హోటల్ ల్ పనిచేస్తున్న ఇందిరమ్మ కాలనీ నివాసి చంద్రశేఖర్ అటువైపుగ పోతు గుండె నొప్పి తో బాధ పడుచు కుప్పకూలిపోవడం జరిగింది. అసమయంలో అటు వైపు వెళ్లుచు గమంచిన కావలి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫీరోజ్ మానవత దృక్పధము తో చంద్ర శేఖర్ కు నిర్వహించి వెంటనే హాస్పిటల్ కు తరలించి,ఒక నిరుపేద ప్రాణాలు కాపాడి వారి కుటుంబలో వెలుగులు నింపడం జరిగింది అని అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఎప్పుడు శాంతి భద్రతలు తో పాటు ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ,సామాజిక సేవా కార్యక్రమలలో పాల్గొంటు ప్రజలకు వారి స్నేహపూర్వక సహాయ సహకారాలు అందిస్తుంటారని తెలిపారు. అలాగే చంద్ర శేఖర్ ప్రాణాలు కాపాడి అతని కుటుంబమునకు ఎంతో సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్. జమాల్, గౌరవ అధ్యక్షులు షేక్. బాష,వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్,హెల్పింగ్ హాండ్స్ , రత్నమ్మ ఫౌండేషన్, ప్రసాద్ రావు, మీకోసం దిలీప్ కుమార్, హ్యాపీ సేవా సంస్థ, ఘని బాష,రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ అలీం, జాగో షేక్ జమీర్,గుడ్ మెన్ బ్రహ్మయ్య రఫీ అహమ్మద్, ఘంటశాల రామచంద్రయ్య, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామ మధుసూదన్ రావు, పూల చాన్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత ఆర్థికంగా ఎదగాలని కేంద్రం నిర్ణయం





**నెల్లూరు, పెన్ పవర్ - ప్రతినిధి జూన్ 11**

ఆహార శుద్ధి పరిశ్రమలో ఉన్నటువంటి అపార అవకాశాలను వినియోగించుకొని గ్రామీణ యువత ఆర్థికంగా ఎదగాలని జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి శ్రీనివాసులు అన్నారు.

బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డి ఆర్ డి ఏ , మెప్మా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆహార శుద్ధి కార్యకలాపాలపై సాంకేతిక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడీ టు ఈట్, రెడీ టు కుక్ విధానంలో ఆహార ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతున్న దృష్ట్యా, ఆహార శుద్ధి రంగంలో ఉన్నటువంటి అపార అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లను ఫార్మలైజ్ చేయడం, ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచడం మౌలిక సదుపాయాలు, ప్యాకేజింగ్, మార్కెటింగ్, బ్రాండింగ్, నైపుణ్యాభివృద్ధి అందించడం, స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం ఉంటాయన్నారు. ఈ పథకం లో 30 శాతం సబ్సిడీ అందిస్తున్నారని వివరించారు. అలాగే వృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించడం, గ్రూపులుగా ఏర్పడిన ఉత్పత్తిదారులకు, స్వయం సహాయ సంఘాలకు మౌలిక వసతులు కల్పించడం, వాటికి బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ మద్దతు కల్పించడమే కాకుండా వ్యాపార నైపుణ్యాలు, ఫుడ్ హ్యాండ్లింగ్ శిక్షణ ఇచ్చి కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు మద్దతు అందిస్తారన్నారు.

# నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

**సీతారాంపురం పెన్ పవర్ -జూన్ 11**

వేసవి సెలవులు అనంతరం సీతారాంపురం మండలంలోని అన్ని పాఠశాలలు ప్రారంభమవుతాయని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి తెలిపారు. కావున మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరి సహ ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా పాఠశాలల. విధులకు హాజరుకావాలని తెలిపారు. అన్ని పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు వచ్చే సమయానికి తరగతులు గదులు. మరుగుదొడ్లు. పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలని ఆయాలకు తెలపాలని చెప్పారు. అలాగే మధ్యాహ్న భోజనం మెనూ మేరకు సంబంధించిన భోజనం రుచికరంగా ఉండాలని ఆదేశించారు. కావున మొదటి రోజు అందరు తప్పనిసరిగా వచ్చే విధంగా చూడాలని తెలిపారు రేపు పాఠశాలలు పునః ప్రారంభం సందర్భముగా ఉపాధ్యాయులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

